నవతెలంగాణ

12/12

12 ఆదిలాబాద్-నిర్మల్
గురువారం 23.8.2018

# ఆర్‌జీయూకేటీ ఆంగ్ల శాఖాధిపతికి రాష్ట్రస్థాయి అవార్డు



అధ్యాపకుడిని సన్మానిస్తున్న అమ్మనాన్న ఫౌండేషన్ సభ్యులు

**నవతెలంగాణ -బాసర**

ఆర్‌జీయూకేటీ బాసరలో ఆంగ్ల విభాగ అధిపతిగా సేవలందిస్తున్న గుజ్జారి శంకర్‌కు అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్రస్థాయి అవార్డును అందజేశారు. అబ్దుల్ కలాం పేరిట దీనిని ప్రదానం చేశారు. ఆయన విద్యారంగంలో చేసిన కృషికి గాను ఈఅవార్డును ముధోల్ ఎంఎల్‌ఏ జీ.విఠల్‌రెడ్డి చేతులమీదుగా ప్రదానం చేశారు. శంకర్ అవుట్‌రీజ్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులకు ఆంగ్లవిద్యపై అవగాహన కల్పించడంతోపాటు ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు అవలంభించాల్సిన పద్ధతులను వివరించారు. తన సేవను గుర్తించి అవార్డుతో సత్కరించిన అమ్మనాన్న ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రతియేటా ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయ మన్నారు. అలాగే అవార్డు గ్రహీత శంకర్‌ను టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం ప్రత్యేకంగా అభినందించారు. మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ రవివరాల డాక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.